

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 21, మే 2025 పేజీలు - 8


## సౌరశక్తి విద్యుత్ ఉత్పత్తి...

# దేశంలోనే మొదటి సారి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సౌరశక్తి వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం సంపాదించుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాములలో మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులతో సోలార్ బ్యాటరీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్వబాగ్స్ ల్యాబ్స్ ద్వారా ఏర్పాటు చేసిన "స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ కో ఆపరేటివ్ సోలార్ బ్యాటరీ యూనిట్ల"ను ప్రారంభించడమే కాకుండా, స్వచ్ఛ శక్తి కేంద్రం, మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలనుకుంటే సాధించలేనిది ఏది లేదని, మహిళలు వంటింటికే పరిమితం కాదని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్ లాంటి దేశాలు న్యూక్లియర్, థర్మల్ విద్యుత్తును పక్కన పెట్టి సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వెళుతున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఇంటి వద్దనుండే ఆదాయం పొందేందుకు సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో మహిళలను లక్షాధికారులుగా చేయాలనే తలంపుతో ఆర్థిక సాయం అందించడం జరిగిందని, అదే సమయంలో తాను శాసనసభ్యుడిగా మహిళా స్వయం సహాయక సంఘాలకు 350 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, స్వశక్తితో మహిళలు పైకి రావాలనే ఉద్దేశంతో ప్రతీక్ ఫౌండేషన్ మిగతా 3లో



# మిల్లులో ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలి


## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మిల్లులో ధాన్యాన్ని దిగుమతిని వేగవంతం చేయాలనీ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెన్‌పహాడ్ మండలం కేంద్రంలో మంగళవారం శ్రీ వెంకట సాయి రైస్ మిల్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం 25 లారీలు దిగుమతి కాకుండా ఉండడం వలన సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో ధాన్యం లారీలను దిగుమతి చేయాలని మిల్లు యజమానికి ఆదేశాలు ఇచ్చారు. మిల్లు యొక్క కెపాసిట్ను డిఎం ప్రసాద్ ను వివరణ కోరగా మండలంలో ఐకెపి పిఎసిఎస్ కేంద్రాలలో మిగిలి ఉన్న ధాన్యాన్ని శ్రీ వెంకట సాయి మిల్లుకు పంపవచ్చు అని తెలుపగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మిగిలిన ధాన్యం మొత్తాని శ్రీ వెంకట సాయి రైస్ మిల్లుకు టాగ్గింగ్ చేయించి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో డియం ప్రసాద్, తహాశీల్దార్ లాలు నాయక్, ఎపియం అజయ్ నాయక్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేనా....?

- అప్పుల్లో జిపి సెక్రటరీలు
- ఎస్ఎఫ్‌సి, 5వ ఫైనాన్స్ నిధులు లేవు
- 16 నెలలు గడిచిన పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు...!
- ఇంతకు రిజర్వేషన్లు ఖరారు అయ్యేనా....?



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సర్పంచుల పదవీకాలం పూర్తయి 16 నెలలు గడిచినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. పాలకవర్గాలు లేక లేకపోవడంతో పంచాయతీ సెక్రటరీలు చిన్న చిన్న పనులు చేయాలన్న అప్పులు తెచ్చి చేస్తున్నామని కార్యదర్శులు వాపోతున్నారు. పాలకవర్గాలు లేక గ్రామాభివృద్ధిలో పంచాయతీ సెక్రటరీలు అప్పులు తెచ్చి పనులు చేస్తున్నారు. ఎస్ఎఫ్‌సి, 5వ ఫైనాన్స్ నిధులు రాకపోవడంతో జిపి లన్ని వెలవెలబోతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1768 జిపిలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఒక్క నల్గొండ జిల్లాలోనే 31 మండలాలకు గాను 856 జిపిలు 7392 వార్డులు ఉండగా, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల గాను 486 జిపిలు, 4388 వార్డులు, యాదాద్రి జిల్లాలో 17 మండలాలు 426 గ్రామపంచాయతీ ఉండగా 3698 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీటితోపాటు ఎంపీటీసీలు, జెడ్పిటిసిల ఎన్నికలు కూడా నిర్వహించవలసి ఉన్నప్పటికీ సర్కార్ మాత్రం మీనమేషాలు లెక్కిస్తుంది. అదేవిధంగా మున్సిపాలిటీల పాలకవర్గాలు లేక వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం హడావుడి చేసిన నిర్వహించలేకపోయిందని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఎన్నికలు నిర్వహించాలని సిద్ధమవుతున్న తరుణంలో బీసీ రిజర్వేషన్ల డిమాండ్ ప్రక్రియ ముందుకు వచ్చింది. దీంతో కుల గణన సర్వే పేరుతో ఇంతకాలం కాలయాపన జరిగింది. గ్రామ పంచాయతీల సర్పంచులు లేక కార్యదర్శులు అన్ని సమస్యలను పరిష్కరించాలంటే నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నారు. అనేకమంది కార్యదర్శులు బంగారం సైతం కుదువబెట్టి జిపి లభివృద్ధికి పనులు చేస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీలు మిగతా 3లో

# స్వామివారిని దర్శించుకున్న కెసిఆర్ మనుమడు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరీశుడి చెంతన కల్వకుంట్ల హిమాన్షు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మనువడు కల్వకుంట్ల కేటీఆర్ కుమారుడు హిమాన్షు మంగళవారం ఉదయం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. హిమాన్షు తన స్నేహితులతో కలిసి గుట్ట ఆలయానికి చేరుకున్నారు. దర్శనం అనంతరం కల్వకుంట్ల హిమాన్షు కు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కల్వ కుంట్ల హిమాన్షు వెంట మాజీ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ఆలయ వీధుల్లో హిమాన్షు కలియ తిరిగారు. ఆలయ ప్రాముఖ్యత గురించి తన స్నేహితులకు హిమాన్షు వివరించారు.

### తండ్రిని హత్యచేసి తల్లి జైలుకు

# అనాధలైన ఆడ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - కొడారి వెంకటేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు




భువనగిరి, మేజర్‌న్యూస్ : ఓ కన్నతల్లి, స్వార్థంతో శారీరక సుఖం కోసం తన ప్రియుడితో కలిసి సొంత భర్తను హత్యచేసి జైలు కెళ్ళిన సంఘటనలో అనాథలైన ఇద్దరు ఆడ పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అనాథలైన ఆడ పిల్లలను కలిసి వారికి అండగా ఉంటామని వారికి మనోధైర్యం కల్పించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెంలో బేర సురేష్ తన భార్య మంగ, పిల్లలు అక్షర (12), లాస్య (3)లతో కలిసి ఉంటున్నాడు. కొంతకాలంగా మంగ, ఆటో డ్రైవర్ స్వామితో వివాహేతర సంబంధం పెట్టుకొని, భర్త సురేష్‌ను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తుంది. ఇది మంచి పద్ధతి కాదని మంగను మందలించిన భర్త సురేష్‌ను, ప్రియుడు స్వామితో కలిసి ఈనెల 14న హత్యచేసి, వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కాలువలో పడ వేసారు. వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులైన బేర మంగ, ప్రియుడు పల్లెర్ల స్వామిలను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ సంఘటనలో అనాథలైన ఇద్దరు ఆడ పిల్లలు అక్షర, లాస్యలను జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకొని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ కోరారు.

# ఆరోగ్య మిత్రాలు నల్ల బ్యాడ్జితో నిరసన

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తమ న్యాయమైనా డిమాండ్లైన ఆరోగ్య మిత్రులకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ హెూదా కల్పిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో మంగళవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ఆరోగ్యమిత్రాలందరూ మరోసారి తమ వీధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా స్వామి వారి కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీ లో ఇంట్రా డిస్టిక్ క్రికెట్ టోర్నమెంట్‌ను భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ముఖ్య అతిగా పాల్గున్ని మ్యాచ్‌ను ప్రారంభించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వేసానాలకు దూరంగా ఉండాలి అని తెలిపారు. ఇలాంటి క్రీడా కారులుగా ఉన్నత శిఖరము అధిరోహించాలని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు వల్ల చాలా మంది వారి క్రీడా నైపుణ్యం పెరిగిందని తెలిపారు. ఈ మ్యాచ్‌లో వివిధ జిల్లాల నుంచి దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో చేసిన స్కోర్ జెశ్వంత్, 36బల్‌లో 69 రన్ కొట్టారు. నరేష్ 26 బల్ 63 రన్, చింటూ రామ్ 7.2 ఓవర్ -0-50-5, స్టాలిన్ రాజ్ 7.2-1-38-5, క్రాంతి, 6-0-44-3. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏ.వి. కిరణ్, రచ్చ శ్రీనివాస్, గంగ వినోద్ టోర్నమెంట్ ఇంచార్జ్ రావులా సతీష్, ఆబోతుల కేతన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక శ్రీఅనగాష్టమి వ్రతములు



మిర్యాలగూడటౌన్, మేజర్ న్యూస్ః పట్టణ పరిధిలోని రైల్వే కాలనీలో గల శ్రీసాయి దత్త ఆశ్రమంలో మంగళవారం సామూహిక అనగాష్టమి ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున దత్తాత్రేయ అభిషేకంలో అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తరలివచ్చి అనగాష్ట వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, విక్రం,వాసు, రవి,అంజిబాబు, పద్మ,సీత,శారద,కళ్యాణి, భవాని,సుకన్య పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతకులు జరగలేదు

### పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఏలాంటి అవకతవకలు జరగలేదని చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చేసిన ఆరోపణలలో ఏలాంటి వాస్తవం లేదని అన్నారు. నకిరేకల్ ప్రాంతంలో ఏ కాంగ్రెస్ నాయకులు సన్న వడ్ల వ్యాపారం చేయడం లేదని అన్నారు. వడ్ల కొనుగోలు ఇప్పటివరకు 80 శాతం పూర్తయిందని మరికొన్ని సెంటర్లలో మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. అక్కడక్కడ మిల్లర్లు ఒక్క పోస వడ్లను రిజెక్ట్ చేస్తే మిల్లర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇకనైనా మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాలని పలికారు. ఈ కార్యక్రమంలో బొంగోని చెరువు మాజీ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్కంటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఏక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ పాలడుగు ఖ్యాతితో కలిసి క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెలలో బీహార్ రాష్ట్రం రాజ్ గిరిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అపాయింట్ చేసిన సందర్భంగా ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, మల్లికార్జున్ రెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కోచ్‌లు పాలడుగు ఖ్యాతి, శివా తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ పదవికి రాజీనామా

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడి పదవికి మరియు సూర్యపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు కారింగుల అన్యాయం గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నా రాజీనామా పత్రాన్ని రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణకి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్యకి పంపినట్లు తెలిపారు.

# దేశంలోనే మొదటి సారి

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా 50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలను ఇచ్చి యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే త్వరలోనే ఈ 50 మంది మహిళలకు బ్యాంకుల ద్వారా మూడు లక్షల రూపాయల చొప్పున బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున జూన్ 2న స్వయం ఉపాధి కై ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.రానున్న రెండు నెలల్లో ఐటిపాముల మాదిరిగానే నల్గొండ మండలం, చర్లపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ రెండు గ్రామాలను తెలంగాణలోని ఇతర ప్రాంతాల వారు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఒక్కొక్కటి ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఐటిపాములకు 100 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మహిళలకు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక స్వచ్ఛ శక్తి కేంద్రం, మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పాత్రాలను అందజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహిళలు ఇంట్లో కూర్చుని సోలార్ విద్యుత్ యూనిట్ల ద్వారా నెలకి కనీసం 2000 రూపాయల ఆదాయం సంపాదించవచ్చన్నారు. ఐటిపాములలో ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలపైనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అంతేకాక అడిగిన వెంటనే రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 100 కోట్ల రూపాయల ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంజూరు చేయించారని, పైపులైన్ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. 70 కోట్ల రూపాయలతో మూసి వరకు కెనాల్ లైనింగ్ పనులు నడుస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛ శక్తి కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు యూనిట్లకు కోతుల బెడద లేకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని 50 మంది మహిళలతో పాటు, ఇతరులను సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు కాలు బయట పెట్టకుండా ఇంటి నుండే ఆదాయాన్ని సంపాదించేలా సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఐఓటి ద్వారా ఈ బ్యాటరీ చార్జింగ్ విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ సోలార్ విద్యుత్తు బ్యాటరీ జీవితకాలం సుమారు 10 సంవత్సరాలు ఉంటుందని, 3000 సైకిల్స్ ఈ బ్యాటరీ పని చేస్తుందని దశాబ్ద కాలం వరకు బ్యాటరీ మార్చాల్సిన అవసరం లేదని అన్నారు. సోలార్ విద్యుత్ బ్యాటరీ యూనిట్లను జాగ్రత్తగా భద్రపరచుకునే బాధ్యత మహిళలపై ఆధారపడి ఉందని, ముఖ్యంగా ప్రతికూల వాతావరణంలో జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఐటిపాములలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీలను ఇన్స్టిట్యూషనలైజేషన్ చేసేందుకు ముందుకు తీసుకెళ్తామన్నారు. 100, 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇంటి యజమానులను సైతం ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని, 50 మందితోపాటు గ్రామంలోని తక్కిన మహిళలను బ్యాటరీ ఏర్పాటులో భాగస్వాములను చేస్తామన్నారు. అలాగే జిల్లాలోని మరో గ్రామంలో సోలార్ విద్యుత్తు బ్యాటరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సౌర శక్తిని విద్యుత్తులోకి మార్చడం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాంటి యూనిట్ ఐటిపాములకే పరిమితం కాకుండా జాతీయ రహదారిపై ఇతర గ్రామాలలో ఏర్పాటు చేసి అందరికీ ఉపయోగపడేలా చేయాలని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించాలని కోరారు. స్వచ్ఛ శక్తి కేంద్రం సీఈఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయలు అందించి ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీ దేశంలోనే మొదటిదని, సూర్యశక్తిని వినియోగించుకుని ఆదాయం సంపాదించుకునేందుకు ఇది మంచి అవకాశం అని అన్నారు .ఈ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, అలాగే విద్యుత్ కు బదులుగా బ్యాటరీల వినియోగించుకోవచ్చు అన్నారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యం నివారించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు సైదమ్మ, ఎల్లమ్మ, తదితరులు మాట్లాడారు. డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ రెవిన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడం పై ఉపాధ్యాయుల దృష్టి పెట్టాలి

## వృత్యంతర శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలి

## కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం పిఎంశ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు కోదాడ మండలస్థాయి ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాన్ని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మంగళవారం ప్రారంభించి మాట్లాడినారు. మే 20 నుండి 24 వరకు ఐదు రోజులు శిక్షణా కార్యక్రమంలో సమయపాలన పాటించాలని, శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలబోధనలో అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల యందు పిల్లల సంఖ్య పెంచడానికి ప్రతి ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో ఉన్న ప్రత్యేకతలు వసతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికి తిరిగి పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఆధునిక టెక్నాలజీ కంప్యూటర్ పరికరాలను బోధనోపకరణాలుగా ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టు యందు చదవడం, రాయడం అర్థమెటిక్ చతుర్విధ ప్రక్రియలను సాధించడం, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఒక గంట ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ప్రారంభం నుండి 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను సాధించడానికి సరైన వాతావరణాన్ని పాఠశాల తరగతి గదిలో కల్పించడంలో ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు భోధనా నైపుణ్యాలతో పాఠ్యప్రణాళిక తయారు చేయడం చేసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాల సాధనలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్నా అంశాలను పాఠశాలలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, రిసోర్స్ పర్సన్‌గా రవిచందర్, పద్మ, స్రవంతి, అంకులయ్య, రామానాయక్, వేణుబాబు, సుమయ్యా పర్వీన్, అజీముద్దీన్, శ్రీనివాస్, సీఆర్పీలు సుజాత, సురేషు, సీతారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేనా....?

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంటున్నారు. ఈ ఏడాది 20 25 లోనే జిపి ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆశావాహులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీల ఎన్నికలు కూడా నిర్వహిస్తే పట్టణాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని పలు వార్డులకు చెందిన ఆశావాహులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ సర్కార్ పాలకవర్గాల ఎన్నికలు నిర్వహించి ఎన్నికల్లో సత్తా చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాలలో ఎంపిక చేసిన కమిటీలలో ఎక్కువగా కాంగ్రెస్ నాయకులు ఉండడంతో ఈ తరుణంలో ఎన్నికలు నిర్వహిస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీలను గెలుచుకునే అవకాశం లేకపోలేదు.

# మొక్కల పెంపకం పై అలసత్వం వహించరాదు

## డిఆర్డిఎ పిడి వై.శేఖర్ రెడ్డి

## వన మహోత్సవం పై అధికార్లకు అవగాహన సదస్సు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మొక్కల పెంపకం పై అధికారులు అలసత్వం వహించరాదనీ డిఆర్డిఎ పిడి వై.శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జన్మస్థాన్ పెల్లి గ్రామంలో వన మహోత్సవం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి సంబంధించి వన మహోత్సవ కార్యక్రమంలో పెంచే నర్సరీలపై పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్లులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు నర్సరీలో అవగాహన కల్పించారు. మొక్కల పెంపకంపై నర్సరీని మెయింటెన్ చేసే విధానం, నర్సరీలలో ఇచ్చిన టార్గెట్ ప్రకారం 100% సర్వైవల్ ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. నర్సరీలో పెంచవలసిన మొక్కలు, వాటిని నాటుటకు స్థలాల గుర్తించాలని చెప్పారు. పారిశుధ్యం లో భాగంగా ఇంటింటికి ఇంకుడు గుంతలు, ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో సామాజిక ఇంకుడు గుంతలు నిర్మించుటకు ఉపాధి హామీ నందు ప్రయోజనం ఉన్నదని గ్రామాలలో ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. పెన్షన్లకు సంబంధించి వేలి ముద్రలు పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ ఇవ్వాలి. గ్రామంలో ఉండని వారికి ఇవ్వకూడదన్నారు. మంచానికి పరిమితం అయిన వారికి ఎంపిడివో అనుమతితో కార్యదర్శులు పెన్షన్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో మేకల విజయభాస్కర్, ఎంపీఓ కె.స్వరూప రాణి, ఇంచార్జ్ ఎపిఓ ఇండ్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# టిడిపి పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడిగా వీరమల్ల అశోక్ గౌడ్

## మునుగోడు మండలం టీడీపీ పూర్తిస్థాయి నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడిగా మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వీరమల్ల అశోక్ గౌడ్ మరియు ఉపాధ్య క్షుడిగా సింగారం గ్రామానికి చెందిన కుంభం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పందుల రాములులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మునుగోడు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని మునుగోడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, భువనగిరి పార్లమెంట్ అడాక్ సభ్యులు చండూరు మండల టిడిపి అధ్యక్షులు ఎండి షరీఫ్, శ్రీపతి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునుగోడు మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గమును ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించినారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్ల అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలకు సముచితమైనటువంటి పదవులు వస్తాయన్నారు. మునుగోడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే పని చేస్తానని చెప్పారు. నూతన కమిటి ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు, నియోజకవర్గం అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్యకి నూతన కమిటి సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులగా పులకరం బిక్షం, కార్య నిర్వకార్య దర్శిగా పొడపంగి సైదులు, మార్నేని అలెగ్జాండర్, ఆళ్ల రాజు, కార్యదర్శిలుగా బయ్య కిష్టయ్య, పందుల నరసింహ, ఎండి పాషా, కోశాధికారిగా నేలకుర్తి సాంబశివరావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సత్తయ్య, ఉకొండి అధ్యక్షులు ఎం.స్వామి, కొంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మండలంలోని వివిధ గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు మరియు భువనగిరి పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు యాట వెంకటేశం, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,కార్యదర్శి చిలువేరు రాజు, అల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాల్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

## 9 అవు దూడలు పట్టివేత

## చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అమరాబాదు నుండి వస్తున్న రెండు అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనాలలో 9 కోడెదూడలను హైదరాబాద్ తరలిస్తుండగా చెక్పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. అట్టి అవుదూడలను గోశాలకు తరలించి డ్రైవర్లు, పశువుల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ఎం.రామ్మూర్తి తెలిపారు.

# పిల్లాయిపల్లి కాలువ మరమ్మతు పనులను పూర్తి చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్

## పిల్లాయిపల్లి కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : జూన్ 25 లోగా పిల్లాయిపల్లి కాలువ మరమ్మత్తు పనులను పూర్తి చేసి వచ్చే పంట వరకు రైతులకు నీళ్లు అందిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు, కళ్లెం రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మంగళవారం పిల్లాయిపల్లి కాలువ మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు తో పాటు స్థానిక రైతులు తో కలిసి ఇరిగేషన్ డిఈ కృష్ణారెడ్డి కలిసి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని విధంగా పిలాయిపల్లి కాలువ కోసం 88 కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అని వారు అన్నారు. కాగా గతంలో మూడుసార్లు క్రాఫ్ హాలిడే ఇచ్చిన పూర్తిస్థాయి పనులు చేయకపోయి వైఫల్యం చెందింది టీఆర్ఎస్ ప్రభుత్వమని వారు అన్నారు. కాగా నేడు ప్రభుత్వం ప్రకటించిన 88 కోట్ల నిధులతో అత్యవసర పనులను అందించడానికి సర్వం సిద్ధం చేస్తామని వారు అన్నారు. 45 రోజుల్లో పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులకు తెలియజేస్తామని వారు అన్నారు .కాగా జంగవారిగూడెం నుండి సుమారు 900 మీటర్ల మేరకు పూర్తిస్థాయి మట్టి తొలగింపు తో పాటు కాలువను వెడల్పు చేసే పనులు ఉన్న నేపధ్యంలో పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరామని వారు తెలి పారు. గత ప్రభుత్వంలో మాదిరిగా తాత్కాలిక పనులు కాకుండా విడతల వారీగా పనులను పక్కాగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని రైతులకు క్రాఫ్ హాలిడే ఇవ్వకుండా రానున్న పంట తర్వాత మరో పంట కూడా పనులను చేసి పూర్తి స్థాయిలో కాలువను చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కోరు కమిటీ సభ్యులు అంబరీష్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, అఖిలపక్ష కమిటీ నాయకులు కోట రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ బోదాసు ఈదయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూషణ్ గౌడ్, మాజీ సర్పంచ్ అందల హరీష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బందారం సుమలత లక్ష్మణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేవీటి స్పోర్ట్స్ క్లబ్ 36వ వార్షికోత్సవం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కేవీటి కోవెలలో కెవిటి స్పోర్ట్స్ క్లబ్ 36వ వార్షికోత్సవాన్ని, కర్నాటి వెంకటేష్ 58వ జయంతిని మంగళవారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీటి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం సంఘ భవనంలో కర్నాటి వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాలనీలోని పలువురు పేదలకు బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా కేవీటి స్పోర్ట్స్ క్లబ్ విద్య, వైద్యంతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ యువజన సంఘంగా అవార్డు పొందిందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యంగా మహిళల వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేసిందని దీనికి అనుగుణంగా ప్రతి చేనేత కాలనీలో మహిళలందరికీ ఉచితంగా వైద్య సేవ అందించనున్నట్లు ఆయన అన్నారు .రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏలే ఉమాశంకర్, సభ్యులు వళ్ళందాస్ మహేష్, కొంక సతీష్, మహేశ్వరం వెంకటేష్, తడక విష్ణు, సీత శ్రీనివాస్, గడ్డం దేవిక నందన్, మంగళపల్లి రాజా రమేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించే

# 4లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## – ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్




భువనగిరి, మేజర్‌న్యూస్ : సంఘాటీత, అసంఘాటీత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు భువనగిరి కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయ త్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరా డి తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు, కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించా లని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్‌లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, మధ్యా హ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వమే వంట గ్యాస్, నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని, ఆటో, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, ముంతాజ్ బేగం నాయకులు గౌరవంతుల శ్రీనివాస్, మడుగుల స్వామి, బోయిని బిక్షపతి, లక్ష్మి, సంధ్య, రమేష్ నరసింహ, వెంకటేష్, పాండు రాంనర్సయ్య, శ్రీకాంత్, మోహన్ దాస్, స్వామి, కృష్ణ, రవి, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం, ఆలేరు నియోజకవర్గం శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వ ర్యంలో వైశాఖ మాసం రేణుక ఎల్లమ్మ తల్లికి జరిగిన ప్రత్యేక పూజలకు హాజరై, విజయవాడ కనకదుర్గమ్మ లడ్డు ప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు మూల రమేష్, బుగ్గ ఉపేందర్, శ్రీశైలం, విజయ్ మంగళవారం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సారగండ్ల నరేష్, బండి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెన పనులను పరిశీలించిన మంత్రి

నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని బిటిఎస్‌రోడ్‌లో నూత నంగా నిర్మిస్తున్న మురికి కాలువ, వంతెన నిర్మాణ పనులను మంగళ వారం తనిఖీ చేస్తున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సత్యనారాయణ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



# చింతపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం నూతన ఎస్ఐగా ఎం.రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించనని ఆయన అన్నారు. మండలంలో డ్రగ్స్, బెట్టింగు, నాటుసారా, ఇల్లీగల్ దందాలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. పోలీస్ సిబ్బంది, పలువురు విలేకరులు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ. యాదయ్య సార్, బదిలీపై హైదరాబాదు వెళ్లారు.

# యూత్ కాంగ్రెస్ యువ సమ్మేళనం





దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ మంగళవారం పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్‌హాల్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవరకొండ నియోజకవర్గ సోషల్ మీడియా - యువ సమ్మేళనం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ్యులు బాలునాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ సైనికుల పాత్ర అమోఘం. యువజన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరంతర శ్రమ, కృషి వల్లే ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా నియోజకవర్గ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు. రైతు రుణమాఫీ, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువత కోసం రాజీవ్ యువ వికాసం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయబడుతుంది వీటిని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, కార్యకర్తలు గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి, ప్రతి కార్యకర్త ఈ విషయాలు ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి భేదాభిప్రా యాలు లేకుండా నాయకత్వాన్ని బలపరిచే దిశగా ముందుకు సాగాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేది ఓ మహాసముద్రం లాంటిది. ఇందు లో పనిచేసిన వారందరికీ నిస్సందేహంగా గుర్తింపు, గౌరవం, సరైన పదవులు లభిస్తాయి అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి సోషల్ మీడియా కార్యకర్త కంకణబద్ధుడై పని చేయాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు ఏ బాధ్యత ఇచ్చిన పార్టీకి కట్టుబడి పనిచేస్తే అవకాశం ఉన్నచోట సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

## - మాటూరి బాలరాజు గౌడ్




భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశంలో యుద్ధ వాతావరణం ఉన్నందువల్ల దేశవ్యాప్త సారథిక సమ్మెను కేంద్ర కార్మిక సంఘాలు మానుకొని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసి మే 20 దేశవ్యాప్తంగా నిరసన దినం పాటిద్దాం అని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్న్ ఎంప్లాయిమెంట్ ఆపరేటింగ్ విధానాన్ని రద్దు చేయాలి సమాన పనికి సమాన వేతనం అమలు చేయట్లేదు వెంటనే అమలు చేయాలి నెలకు కనీస వేతనం,అన్ని రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి పెన్షన్తో సహా సామాజిక భద్రతలో భాగస్వామ్యం చేయాలి పాత పింఛన్ పథకాన్ని పునరుద్ధరించాలి ఎన్టీఆర్, యుపిఎస్‌ను రద్దు చేయాలి బోనస్ ప్రావిడెంట్ ఫండ్ అర్హతపై ఉన్న సీలింగ్ తొలగించాలి గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి 45 రోజుల వ్యవధిలో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసి యూనియన్ ఏర్పాటు చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా చేయాలి పెరిగిన ధరలను నియంత్రించాలి పెట్రోలియం ఉత్పత్తులు, వంటగ్యాస్‌పై సెంట్రల్ ఎక్సైజ్ పనులను తగ్గించాలి ఆహార భద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలి ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి ప్రైవేటీకరణను అరికట్టాలి నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ ఎన్ఎంపిను రద్దు చేయాలి బొగ్గు గనులతో సహా గనుల నుండి వచ్చే లాభాల్లో 50% వాటాను స్థానిక ప్రజలకు ముఖ్యంగా ఆదివాసీలు, రైతులు అభివృద్ధి కోసం అందులో వచ్చేటువంటి ఆదాయాన్ని కేటాయించాలి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర సి-50% నిర్ధారించాలి విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలి, విద్యుత్ ప్రవేటికలను ఆపాలి, స్మార్ట్ మీటర్లను పెట్టకూడదు, ప్రజలు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించ కుండా పరిశ్రమ యజమాని లేదా పని చేయించుకుంటున్న యజమానికి కొమ్ముకాస్తు న్నారని వివరిన్చారు. నూతన విద్య విధానా న్ని ఎన్విపిని 2020ను రద్దు చేయాలి కార్మికులం దరికీ గృహ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో కేటాయించకుండా ప్రభుత్వ భూములను ప్రైవేటు కార్పోరేట్లకుకు అప్పుచెప్తూ, సంవత్స రాల తరబడి లీజుకు ఇస్తున్నారు, ప్రభుత్వాలు వాటిని ఉపసంహరించుకోవాలి. వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందించి వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి. అధిక సంపన్నుల పైన పన్ను విధించాలి, కానీ పన్నులు విధించకుండా కోట్ల రూపాయలు వాళ్లకి కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నది, రైతులకు సబ్సిడీలు ఎత్తేసి ఎరువులు పురుగు మందుల ధరలను పెంచి దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తున్నదని అన్నారు. గత 100 సంవత్సరాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో అమలు చేసి దేశంలో అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని చూస్తుంది దీనివల్ల కార్మికులు తీవ్ర అన్యాయానికి గురి అయ్యి శ్రమ దోపిడికి గురి అవుతారు కాబట్టి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక సంఘాలు ఎస్కేయం సంయుక్త కిసాన్ మోర్చా సూచిస్తుంది జూలై 9లోపు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అన్నారు.2025 -26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని అన్నారు ఉపాధి, నిరుద్యోగం,అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, దాసరి లక్ష్మయ్య, గౌటి సత్తయ్య, పాక శేఖర్, పెద్దమ్మల కృష్ణ, కొలిపాక వెంకటేష్, గులేని సత్తయ్య, పాలడుగు రవి, నర్సమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం కొనుగోలును వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాలో నగదు త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేసేంతవరకు రైతులు తమ ధాన్యపు రాశులపై పట్టాలు కప్పి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై ప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,ఏవో మురళి బాబు,సీసీలు ముత్తయ్య, నిర్వాహకులు, రైతులు ఉన్నారు.


# స్వామివారికి సమిధలు అందజేత



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారికి మంగళవారం హోమ సమిధలు అందజేశారు. స్వర్గీయ గౌలీకర్ కిషన్ రావు జ్ఞాపకార్థం కుమారుడు నర్సింగ్ రావు కోరిక మేరకు ఆలయంలో స్వామివారి సుదర్శన నరసింహ హోమం, శివాలయంలో చండీయాగం, రుద్ర హోమంలో వినియోగించేందుకు మర్రి, జువ్వి, మోదుగు, రావి తదితర 30 క్వింటాళ్ల హోమ సమిధలు మాజీ టీటీడీ లోకల్ అడ్వైజర్, మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ వడ్లోజు వెంకటేష్ చేతుల మీదుగా ఆలయ అధికారులకు అందజేశారు.

# ఎస్సీ హాస్టల్‌లో మౌలిక వసతుల పై తనిఖీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టల్ అద్దె భవనంలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ డబ్ల్యు ఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ ధనలక్ష్మి మంగళవారం ఎస్సీ హాస్టల్ అద్దె భవనాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న గదులను పరిశీలించి ఫ్యాన్లు, లైట్లు, స్నానపు గదులను పరిశీలించి ఎస్టిమేషన్ కాపీని అడిషనల్ కలెక్టర్‌కి పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట హాస్టల్ వార్డెన్ రాజు ఉన్నారు.



భారతి కళాశాల-మాల్"లో

విద్యతో పాటు భవిష్యత్‌లో

# 100% ఉద్యోగ అవకాశాలు

## ప్రిన్సిపాల్ హనుమంతు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : "వి.టీ.నగర్ (మాల్) గోడుకొండ్ల ప్రాంతంలో "భారతి జూనియర్, డిగ్రీ కళాశాల"కు రిలయన్స్ ట్రెండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ జాబ్ మేళాలలో, రాత పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు భారతి జూనియర్, డిగ్రీ కళాశాలకు "ప్రత్యేక గుర్తింపు" లభించింది. మాల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న మండలాలు 'మాడుగుల, చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడ, యాచారం విద్యార్థులకు గతంలో వందలాది మందికి ఉద్యోగం కల్పించడం జరిగింది. భవిష్యత్‌లో భారతి విద్యార్థులకు మంచి విద్యతో పాటు, 100% ఉద్యోగ కల్పనే ప్రధాన ధ్యేయంగా టాస్క్ "తెలంగాణ అకాడమీ స్కిల్ నాలెడ్జ్ "ట్రైనింగ్ ద్వారా ప్రభుత్వంచే గుర్తింపుపొందిన టాస్క్, ఇతర ప్రముఖ కంపెనీలు భారతి కళాశాల విద్యారాలకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా భారతి కళాశాల విద్యార్థులకు, ఇతర కళాశాల విద్యార్థులకు కూడా మెగా జాబ్ మేళా ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తాము అని సంతోషం వ్యక్తం చేస్తున్నాము. భారతి కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు భారతి కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు యాదవ్‌కి రిలయన్స్ ట్రెండ్ మేనేజర్. వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండలంలోని పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మాత డయాగ్నస్టిక్, పాలిక్లినిక్‌లో లయన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనకల్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ ఎంతో మంది ప్రైవేట్ ఆసుపత్రులలో చూపించుకోలేక అందత్వం పొందుతున్నారని అన్నారు. అలాంటి వారికి ఉచితంగా లయన్స్ క్లబ్ వారు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్‌గా షేక్ నాగుల్ మీరా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్ స్వాతి, వీరేంద్ర చారి, క్యాంప్ మేనేజర్ లయన్ ఏలేటి నారాయణరెడ్డి క్లబ్ అధ్యక్షులు, లయన్ బందు కృష్ణయ్య, కార్యదర్శి లయన్ నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారి లయన్ షేక్ నాగుల్ మీరా, కోఆర్డినేటర్ లయన్ సాబాధి వెంకట్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మెంబర్షిప్ చైర్మన్ షేక్ యాకూబ్ అలీ, మహమ్మద్ ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మంది పరీక్షకు ఎంపికైనారు, వారిని సూర్యాపేట కంటి ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# ధనమూర్తి మృతికి సిపిఐ నాయకుల నివాళి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన నర్సింగ్ ధనమూర్తి తాటి చెట్టుపై నుండి అకాల మృతి చెందడం పట్ల మంగళవారం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనమూర్తి మృతి తీరనిలోటు అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ,దొంతగాని సత్యనారాయణ,చెన్నగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు, పుట్టా న రసింహా, రమేష్, బత్తిని మల్లయ్య, దొంతగాని వెంకటేశ్వర్లు,పుట్ట లక్ష్మయ్య పాల్గొన్నారు.



తాటిచెట్టుపై నుండి మృతి చెందిన నర్సింగ్ ధనమూర్తి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ధనమూర్తి మృత దేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ధనమూర్తి తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటం వలన బలంగా దెబ్బలు తగిలి సిరియస్‌గా ఉండటంతో హాస్పటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు.బీసీ కార్పొరేషన్ నుండి రూ.25వేలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల సైదయ్య, జిల్లా కమిటీ సభ్యులు కుక్కడపు రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ, చిన్న వెంకటేశ్వర్లు,కాసాని వీరస్వామి పాల్గొన్నారు.

# రైతులకు కావాలసిన సౌకర్యాలు కల్పించాలి

## - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్




హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కోరారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎరువుల ఇతర అవసరాలు తీర్చాలని కోరారు. రైతులకు ఉపయోగపడే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. రైతుబంధు నిధులు రైతుల ప్రాథమిక అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అనేక ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అకాల వర్షాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,గాంధీ,రమణ పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం లక్కవరం గ్రామ యూత్ అధ్యక్షునిగా సతీష్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సూంఘం యూత్ అధ్యక్షుడిగా కాసారపు సతీష్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్ పట్టణం లోని బీసీ భవన్‌లో సతీష్‌కు నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు సామాజికంగా రాజకీయంగా దక్కవలసిన వాటా దక్కలేదని,స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి కావస్తున్న కూడా బీసీలు అనేక రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు అందవలసిన వాటా కోసం ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి అన్ని రంగాల్లో బీసీలు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీసీలు తమ హక్కుల సాధన కోసం పోరాడే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండల కమిటీ పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజియాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీపా, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహాచారి, యూత్ నాయకులు కొట్టు శేఖర్, మేకల సైదయ్య, కర్నె కృష్ణ,బ్రహ్మాచారి, శెట్టి శ్రీనివాస్, అన్నదానం గోపి, బండి నాగేశ్వరరావు, యుగంధర్‌చారి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం నూతనకల్, తుంగతుర్తి, మద్దిరాల మండలం పోలుమళ్ళ, రామచంద్రాపురం, జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి, తిమ్మాపురం-2, సూర్యాపేట మండలం ఎర్కారం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా తూర్పలా పోస్తేనే ధాన్యం నాణ్యతగా ఉంటాయన్నారు. ఆకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కాంటా వేయగానే వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు. లారీలను సర్దుబాటు చేస్తామని అలాగే మీకు అందుబాటులో ఉన్న లారీలను సర్దుబాటు చేసుకోవాలని సాధ్యమైనంత తొందరగా కేంద్రాలలో ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేయాలని సూచించారు. రైతులతో మాట్లాడుతూ రెండు, మూడు రోజులలో అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకి భరోసానిచ్చారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారు ఇంకా ఎన్ని లోడ్లకి సరిపోను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ ఐకెపి నుండి 8145 క్వింటాలు, మద్దిరాల నుండి 4500 క్వింటాలు, జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి యన్‌డిసియం నుండి 8000 క్వింటాలు, ఐకెపి తిమ్మాపురం నుండి 8400 క్వింటాలు, తుంగతుర్తి ఉమెన్స్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నుండి 6200 క్వింటాలు సూర్యాపేట మండలం ఎర్కారం పిఏసీఎస్ నుండి 21400 క్వింటాలు ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి సూర్యాపేట మండలం బాలెంల లోని వజ్ర రైస్ ఇండస్ట్రీస్, పెన్‌పహాడ్ మండలం మాచారంలోని వెంకటసాయి రైస్ ఇండస్ట్రీస్‌ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు జాప్యం చేయకుండా ధాన్యం దిగుమతి చేసుకోని లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పోరేషన్ డియం ప్రసాద్, తహాశీల్దార్లు శ్రీనివాసరావు, అమీన్‌సింగ్, రాంప్రసాద్, లాల్‌నాయక్, ఎంపిడిఓ సునీత, ఎఓ మురళీబాబు, ఏపియం రాంబాబు, ఏఈఓ సత్యం, ఇంచార్జిలు నాగార్జున, ముత్తయ్య, సురేష్, సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి అందాల పోటీ నిర్వహణ మీద ఉన్న శ్రద్ధ

# అన్నం పెట్టే రైతుల మీద లేదు

## మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా ఇంట్లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రపంచ సుందరీమణులకు చూపించిన ప్రదేశాలన్నీ నాగార్జునసాగర్ బుద్ధవనం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, సచివాలయం పిల్లలమర్రి అన్ని కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసినవే. ఏడాదిన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఏంటంటే అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూముల అమ్మకం, మూసి నది సుందరీకరణ పేరుతో నిధులను కాజేయడం, ఆక్రమణల సాకుతో హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేయడమే ప్రభుత్వ సాధించిన ప్రగతి ఉద్యోగుల జీతభత్యాలకు, సంక్షేమ పథకాల అమలుకే డబ్బులు సరిపోవడం లేదు మీరు నన్ను కోసినా నా దగ్గర డబ్బులు లేవు అంటూ ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు సిగ్గు చేటుగా ఉంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో ఉండి రాష్ట్రం దివాలా తీసింది అంటూ మాట్లాడడం సరికాదు. అందాల పోటీల నిర్వహణకు మాత్రం ప్రభుత్వం వద్ద 200 కోట్ల రూపాయలు ఉంటాయి కానీ రైతులకు రైతుబంధు, రుణమాఫీ చేసేందుకు మాత్రం డబ్బులు ఉండవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసేందుకు ఐకెపి కేంద్రాల్లో సరిపడా బస్తాలు లేవు, కొన్న ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించేందుకు లారీలు లేవు. ధాన్యం కొనుగోలు అంతా అస్తవ్యస్తంగా ఉంది. కాంగ్రెస్ పాలన పూర్తిగా అవినీతిమయం దోచుకోవడం దాచుకోవడమే కాంగ్రెస్ పార్టీ నాయకులు నైజం. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అర్హులైన పేదలను పక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తున్నారు. ప్రాజెక్టుల నిర్వహణ, నీటీ సద్వినియోగం పై ప్రభుత్వానికి అవగాహన లేదు. నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఆంధ్ర రాష్ట్రం వాళ్లు నీటిని అక్రమంగా తరలించకపోతున్న ప్రభుత్వం చోద్యం చూస్తుంది. నాగార్జునసాగర్ జలాశయం ఆగస్టు మొదటివారానికి పూర్తిగా నిండింది, డిసెంబర్ వరకు నిండు కుండలా ఉంది కానీ మూడు నెలల్లోనే నాగార్జునసాగర్ జలాశయంలోని నీరంతా ఖాళీ చేశారు. ఈరోజు నాగార్జునసాగర్ జలాశయంలో నీరు డెడ్ స్టోరేజీలోకి వెళ్ళిపోయింది. నారుమల్లకు నీరు కాదు కదా ఆగస్టు వరకు తాగునీటిని కూడా ఇవ్వలేని పరిస్థితిలో నాగార్జునసాగర్ జలాశయం ఉంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, నాగులవచ తిరుపతి రావు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కామాల జానయ్య, పామోజు వెంకటా చారి, పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయినా గుండెబోయినా వెంకటేశ్వర్లు, పొదిల్ల శ్రీనివాస్, సురభి రాంబాబు,మాజీ ఎంపీటీసీ పెద్దమాము యాదయ్య, రాయణబోయినా రామలింగయ్య, మాజీ సర్పంచ్ రాములు, శంకర్, సందీప్ తదితర నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని, 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం సిఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మే 20వ తేదీన జరుప తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సందర్భంగా సమ్మె వాయిదా వేసినట్లు చెప్పారు. బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్‌లో ప్రయోజనాల కోసమే 4 లేబర్ కోడ్ లను అమలు చేయాలని యోచనలు విరమించుకోవాలని కోరారు. ముందుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహా, బాకీ అండాలు, రుద్రవరం నర్సింహా, దుర్గేష్, పాల వరమ్మ, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణ రెడ్డి, ఐడియల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, శ్రీనివాసరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొడ్డు బాబురావు, ఐతరాజు యాదయ్య, కల్లూరి కుమారస్వామి, జిట్ట స్వామి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన వి.ఆదర్శ్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి దగ్గరి బంధువు వెదిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జి వి.ఆదర్శ్ రెడ్డితో పాటు పలువురు నాయకులు మంగళవారం కొంపెల్లిలోని వెదిరే బ్రదర్స్ నివాసానికి వెళ్లి వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధుసూదన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అనంతరం కుమారులు అయిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మేఘారెడ్డి, వెదిరే శ్రీనివాస్ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిలను పరామర్శించినారు.

# భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడినీ చేయించుకోవాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహా గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడినీ చేయించుకోవాలనీ పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహా గౌడ్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో ప్రతి రైతుకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుందన్నారు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందనీ పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా,రుణమాఫీ, తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదనీ స్పష్టం చేశారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం చేసి

# మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వల్లెపు మల్లేష్ ఇటీవల మరణించారు. దీంతో తన ఇద్దరు కుమారులు అనాథలు అయినారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనాథలు అయిన పిల్లలకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ గట్టుపల్ మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం రూ.10000/- రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.5000/-, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల ఐలయ్య రూ.5000/- గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్రగోని వెంకటేశం రూ.1500/-, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ వనం రమేష్ రూ.1000/-, ఉపసర్పంచ్ భీమనపల్లి సైదులు రూ.1000/- పార్టీ సీనియర్ నాయకులు మైల వెంకటేశం రూ.1000/- గ్రామ శాఖ ఉపా అధ్యక్షుడు భీమనపల్లి అచ్చయ్య రూ.500/- మొత్తం రూ. 25000/- రూపాయల అర్థిక సహాయం చేసి పిల్లలకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భీమనపల్లి ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భీమనపల్లి రాజు, పార్టీ సీనియర్ నాయకులు వరికుప్పల పెద్ద పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలించిన వాహన యజమానుల పై కేసు నమోదు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సోలిపురం గ్రామం చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల వెంచర్‌కి 70 ట్రిప్పులు సుమారు పది లక్షల రూపాయల విలువ చేసే మట్టిని అక్రమంగా తరలించిన వాహన యజమానులపై మునుగోడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మునుగోడు ఇంచార్జీ తహసీల్దార్ నేలపట్ల నరేష్ పిర్యాదు మేరకు మునుగోడు ఎస్ఐ సోలిపురం చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలించిన వాహనాలు మరియు యజమానులపై 303(2) బిఎన్ఎస్, 3 పిడిపిపిఏ, ఎఫ్ఐఆర్ నంబర్ 98/2025 నమోదు చేసినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా మండలంలోనీ పలుచోట్ల నుండి అదేవిదంగా సోలిపురం చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలించారని ఫిర్యాదులో పేర్కొనట్లు సమాచారం.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన గాజుల కలమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మంగళవారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించీ ఆర్థిక సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొచ్చర్ల బాబు, తూముల వెంకటేశ్వరరావు,సంద జ్యోతి, గాజుల ఉపేందర్, గాజుల మల్లయ్య, సాయిలు, వెంకటేశ్వర్లు, ఆంధ్రయ్య, ఏర్పుల ఉప్పలయ్య, వెంకన్న, ప్రవీణ్, కృష్ణయ్య, విజయ్, సుదర్శన్, అమృతయ్య, సుందరయ్య, కిషోర్, పరమేష్, ఏడుకొండలు, భద్రయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి

# పేదలకు పంచడమే మా ప్రజా ప్రభుత్వ విధానం

### - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ మంగళవారం పట్టణంలోని 12, 13, 14వ వార్డులలో 2కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు లేక దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తన దృష్టికి తేవడంతో కావాల్సిన నిధులు మంజూరు చేసి,పనులు ప్రారంభించుకున్నాం అని అన్నారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తీ చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఎక్సైజ్ శాఖ వారు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం దేవరకొండ మండలంలోని జర్పుల తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# పోచంపల్లి మండల తహసిల్దార్‌గా పి.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల తహసిల్దార్‌గా పి.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వలిగొండ తహసిల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీ పై పోచంపల్లికి రావడం జరిగింది. ఇప్పటివరకు మండల ఇన్చార్జి తహసిల్దారుగా మండల డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరావు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా తన తహసిల్దారుగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డికి అధికారులు, సిబ్బంది, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మూడేళ్ళలో ఎస్ఎల్‌బీసీ సోరంగాన్ని పూర్తి చేస్తాం..

## యడవల్లి ప్రాజెక్టు మరమ్మతుల పనులకు శంకుస్థాపన..


## సన్నబియ్యం పంపిణితో 3కోట్ల మంది మూడు పూటల బోజనం..

## కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

## తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్, మేజర్‌న్యూస్ ః వచ్చే మూడేళ్ళలో ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గన్ని పూర్తి చేస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జీ.యడవల్లి గ్రామంలోని యడవల్లి ప్రాజెక్టు మరమ్మతు పనులకు రూ.1.30 కోట్లు నిధులతో ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో రూ.4కోట్లతో 84 ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేసామన్నారు మిగిలినవి విడతలవారిగా కట్టిస్తామన్నారు,రూ.5 కోట్లతో బీటీ రోడ్లు నిర్మాణం చేపడతామన్నారు.సన్నబియ్యం పథకం పేదలపాటి వరం అని సన్నబియ్యంతో 3కోట్ల మంది మూడు పూటల కడుపు నింపుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పెద్దపీట వెస్తుందన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో కనగల్,జీయడవల్లి ప్రాజెక్టులను మరమ్మతులను యాది మరిచిందన్నారు.40ఎండ్లు దాటిన ప్రతి ఒక్కరు కనగల్ పీచ్‌సీలో గ్లకోమ టెస్టులు చేయించుకుని తగిని మందులు వాడాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అడిషనల్ కలెక్టర్ అమిత్ నారయణ, ఆర్డీవో అశోక్‌రెడ్డి,తహసీల్దారు పద్మ,ఎంపీడీవో జయరాం, ఆర్‌ఐలు సునిత,యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి,నర్సింగు మురళీధర్‌గౌడ్,కృష్ణయ్యగౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు,ఆయా శాఖల అధికారులు,కార్యకర్తలు,రైతులు పాల్గోన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కల కోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమల పాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 28,17,208.

## ఉద్యమ నాయకుడు

# సింగం రామ్మోహన్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ, మేజర్‌న్యూస్ : 68 సంవత్సరాల వయస్సులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే నాయకుడు నిరంతరం టిఆర్ఎస్ పార్టీ కోసం పని చేసే నిరంతర శ్రామికుడు సింగం రామ్మోహన్ అని ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, పిఏసిఎస్ ఛైర్మెన్ దోతి శ్రీనివాస్, యువ నాయకుడు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామెల్



అడ్డగూడూర్ మేజర్‌న్యూస్ ః టిపిసిసి రాష్ట్ర నాయకులు, మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఛైర్మెన్ ఇటికాల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్ గార్డెన్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకకు ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి చిరంజీవికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తీసుకొచ్చిన కేక్‌లను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, సింగిల్ విండో ఛైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ ఛైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ చిత్తలూరు సోమన్న, మందుల సోమన్న, కేసారపు శ్రీనివాస్‌రెడ్డి, కోటపాక బాలరాజు, ఖమ్మంపాటి సోమన్న, బెల్లంకొండ యాదయ్య, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.